నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక


C2 వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక...
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న వాస్తవ తెలంగాణ
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్స్ (పురుషులు లేదా స్త్రీ) కావలెను.
call:8499902850
www.vasthavatelangana.com
vasthavatelangana@gmail.com
అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత



PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 11 సంచిక: 435 మంగళవారం, 6 ఆగస్టు 2024 పేజీలు - 6 వెల : 3/-


# తెలంగాణకు రండి.. పెట్టుబడి పెట్టండి



## ప్రవాసులతో సీఎం రేవంత్‌రెడ్డి

రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు. "గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను" అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని చెప్పారు. 'ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది.. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేనిపోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం%'' అని సీఎం ప్రకటించారు. మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి%'' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.


# బంగ్లాదేశ్ కు రైలు సర్వీసులు రద్దు..



## ఎల్ఐసీ ఆఫీసు మూసివేత

పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్‌కు వెళ్లే అన్ని రైళ్ల సర్వీసులను సస్పెండ్ చేసినట్లు భారతీయ రైల్వేస్ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. రిజర్వేషన్ల అమలు కోసం బంగ్లాదేశ్ అంతటా చెలరేగిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతోపాటు ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి, పాలనా పగ్గాలను సైన్యానికి అప్పగించడం వంటి పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది. తొలుత గుర్తు తెలియని ప్రదేశానికి షేక్ హసీనా తరలి వెళ్లారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ కు వెళ్లే విమాన సర్వీసులను భారతీయ రైల్వే సస్పెండ్ చేయడం గమనార్హం. బంగ్లాదేశ్ లో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడి భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఆఫీసును మూసేస్తున్నట్లు ఎల్ఐసీ సోమవారం ప్రకటించింది. ఈ నెల ఏడో తేదీ వరకూ బంగ్లాదేశ్ లోని తమ ఆఫీసు మూసేస్తున్నట్లు సోమవారం ఎల్ఐసీ రెగ్యులేటరీ ఫైలింగ్'లో తెలిపింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం కూడా ఆగస్టు ఐదో తేదీ నుంచి ఏడో తేదీ వరకూ మూడు రోజుల పాటు కర్ఫ్యూ విధించిన సంగతి తెలిసిందే.

# బంగ్లాదేశ్ అనిశ్చితిపై మోదీ ఉన్నత స్థాయి సమావేశం



వాస్తవ తెలంగాణ న్యూస్ : మన పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో జరుగుతోన్న పరిణామాలపై పలువురు మంత్రులతో చర్చించారు. ఈ సమావేశానికి కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్, కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షాతో పాటు మరికొందరు మంత్రులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు మోదీతో ప్రత్యేకంగా సమావేశమైన జై శంకర్ బంగ్లాదేశ్ పరిణమాలను వివరించారు. అంతర్యుద్ధం నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని భారత పౌరులను అప్రమత్తం చేసింది ఇండియన్ ఎంబసీ. అత్యవసరమైతే తప్ప బైటికి వెళ్లకూడదని అలర్ట్ చేసింది. హింసాత్మక వాతావరణం చల్లబడేవరకు బంగ్లాదేశ్‌కు వెళ్లవద్దని ఇక్కడున్నవారిని హెచ్చరించింది. ఢాకాలోని భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలంటూ ఎమర్జెన్సీ ఫోన్ నంబర్లు ఏర్పాటు చేసింది భారత విదేశాంగ మంత్రిత్వశాఖ. పొరుగుదేశంలో పరిణామాల్ని కూడా ఓ కంటి కనిపెడుతూ.. ఆచితూచి స్పందిస్తోంది మోదీ సర్కార్. ఇదిలా ఉంటే ప్రధానిగా రాజీనామా చేసిన అనంతరం షేక్ హసీనా భారతదేశానికి వచ్చారు. భారత్ తనకు "సురక్షితమైన ప్రదేశం"గా ఆమె పరిగణించారు. గత కొన్నేళ్లుగా షేక్ హసీనా, ఆమె ప్రభుత్వానికి భారత్ బలమైన మిత్రదేశంగా ఉంది. బంగ్లాదేశ్ అనేక ఈశాన్య భారత రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకుంటోంది, ఈ ప్రాంతాలు చాలావరకు తీవ్రవాద సమస్యలను ఎదుర్కొన్నాయి. హసీనా తన పదవీ కాలంలో బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే భారత వ్యతిరేక మిలిటెంట్ గ్రూపులపై చర్యలు తీసుకున్నారు. ఇది భారతదేశంతో బంగ్లాదేశ్ సంబంధాలను బలోపేతం చేసింది

# ఈనెల 7న నిర్వహించే ఉపకులాల హక్కుల సాధన కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కావాలి






– రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో.

ఉప్పల్, ఆగస్టు 5( వాస్తవ తెలంగాణ ): ఈ నెల 7వ తేదీ బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో హరిత టూరిజం ప్లాజా లో నిర్వహించే సమావేశానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలంగాణ 57 ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. సోమవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఉప కులాల ఐక్యవేదిక అధ్యక్షులు తూర్పాటి హనుమంతు వెల్లడించారు.స్వాతంత్రం సిద్ధించి 60 సంవత్సరాలు గడిచిన అంబేద్కర్ అశాయలను ఎస్సి అన్ని కులాలు పొందలేక పోతున్నారని, తెలంగాణలో 57 ఎస్సి కులాలు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఎస్సి ఉప కులాలు ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు దాటిన ఎస్సి ఉప కులాలకు విద్య, ఆర్థిక,రాజకీయ ఉద్యోగ రంగాలలో పుర్తిగా వెనకబడి ఉన్నామన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన మా ఉపకులాలపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాదిగ సంఘం అధ్యక్షులు మెడి పాపయ్య హాజరయ్యారు.ఎస్సి ఉపకులాలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు పరచాలని, మళ్ళీ కొత్తగా సర్వే చేయాలని డిమాండ్ చేశారు.ముందు జరిగే ఎన్నికల్లో మామాట మాకు కావలి డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో ఎస్సీ కులాల వర్గీకరణకు అనకులంగా తీర్పు ఇచ్చినందుకు సుప్రీంకోర్ట్ వారికి ధన్యావాదాలు తెలిపారు. ఈనెల 7 వ తారీకు బేగంపేట్ హరిత ప్లాజాలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలతో జరగబోయే ఉప కులాల మీటింగుకు అందరూ హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమం లో హోలియ దాసరి జంగిర్, దక్కరి బాణలు మంగిష్, కర్నే ముత్యాలు మస్తీన్ రాగడి కిష్టయ్య, సంగర మెచే దేవరకొండ రాంరాజ్, దక్కాలి కరిన కంటి రాములమ్మ, బైండ్ల మురళి, చందు, గడ్డం, సంజీవ్,గగన వెంకటస్వామి, తూర్పటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం లో మొక్కలు నాటిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, ఆగస్టు 5( వాస్తవ తెలంగాణ ):కాంక్రిట్ జంగిల్ గా మారిపోతున్న గ్రేటర్ హైదరాబాద్ లో... పరిశుభ్రత ను గాలి కొదిలేసిన గత ప్రభుత్వాల చేతకాని తనం వల్ల ఎదురువుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకొచ్చిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ లో మొక్కలు పంపిణీ చేసి, భరత్ నగర్ లో టిఎస్ హాస్పిటల్ పక్కన మొక్కలు నాటే కార్యక్రమాన్ని కాలనీ వాసులతో కలిసి మొదలుపెట్టారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునివ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ చందాన ,మహంకాళి రాజు ,సుంకు శేఖర్ రెడ్డి ,బింగి రాజేష్ , ముదిరాజ్ ,టి ఎస్ హాస్పిటల్ శివా రెడ్డి ,నవీన్ ,పండ్ల బాలయ్య ,బజారు నవీన్ గౌడ్ ,పోగుల సంజీవ్ రెడ్డి ,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి ,బటీకిర్ కుమార్ ,రంగుల శేఖర్ ముదిరాజ్ ,ఈగ



చక్రధర్ ,గౌరిగ శివాజీ ,కాయల సీను ,అంకాస్ నరేష్ ,పాల్గొన్నారు



# స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్







చిలుకానగర్, ఆగస్టు 5 ( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి మొక్కలు నాటారు, సోమవారం నుండి ఐదు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని నాటిన మొక్కలను కచ్చితంగా కాపాడుకునే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు.పర్యావరణాన్ని మనం కాపాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందని ఈరోజు నాటిన ఒక చిన్న మొక్క రేపు పెద్ద వృక్షమై 100 ఆక్సిజన్ సిలిండర్లకు సమానంగా ఆక్సిజన్ పంచుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ముద్దాం శ్రీనివాస్ యాదవ్ , బాలకృష్ణ గౌడ్ ,బంటి గౌడ్, పాపిరెడ్డి, ఐలేష్ కురుమ,జిహెచ్ఎంసి శానిటేషన్ డి ఈ చందన, సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ డి డి చంద్రశేఖర్, ఎ ఈ నరసింహారావు, ఎంటమాలజీ ఏఈ. నరేష్ రెడ్డి, సూపర్వైజర్ అజయ్,కమ్యూనిటీ ఆఫీసర్ వాణి దేవి , ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి ,మాణిక్ ప్రభు, వేణుగోపాల్, జిహెచ్ఎంసి ఆర్ పి లు రాణి, రుక్మిణి,సరిత, రేణుకా, మల్లేశ్వరి, జమున, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ లో ఫలహారం బండి ఊరేగింపు కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో హాజరైన ఎంపీఆర్



చిలుకానగర్, ఆగస్టు 5 ( వాస్తవ తెలంగాణ ): బోనాలను పురస్కరించుకొని చిల్కానగర్ లో ఉర్సు పెంటయ్య అద్వర్యం లో ఆదివారం రాత్రి నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు లో రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,కొంపల్లి బాలరాజ్ ,ఆగం రెడ్డి ,సంతోష్ రెడ్డి ,అమరేశ్వరి గారు ,రాజేష్ ముదిరాజ్ ,నల్లవెలి మహేందర్ ముదిరాజ్ ,ఈగ అంజయ్య ,సుశీల ,దండుగుల శంకర్ ,మంచాల రఘు ,పస్తం శ్రీరాములు ,అమర్ ,సత్యం ,కావాలి రామ్ ,రాధా కృష ,కుమార్ ,శివ తదితరులు



పాల్గొన్నారు.



# జలగం వెంకటేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు పరమేశ్వర్ రెడ్డి





**–జలగం వెంకటేష్ కుటుంబానికి అండగా నిలుస్తాం**

మౌలాలి, ఆగస్టు 5 ( వాస్తవ తెలంగాణ ): మీర్పేట్ హెచ్ .బి .కాలనీ మాజీ కౌన్సిలర్ జలగం వెంకటేష్ అనారోగ్యంతో పనువపదించారు. సమాచారం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి ఇంద్రనగర్ కాలనీ వెళ్లారు. జలగం వెంకటేష్ పార్ధివదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జలగం వెంకటేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పరమేశ్వర్రెడ్డి ,అంజి రెడ్డి ,సీత రామ్ రెడ్డి ,రాఘవ రెడ్డి ,అంజయ్య ,ఉదయ్ ,మల్లికార్జున్ ,నరేందర్ తెలిపారు.

# మిస్ అయిన మైనర్ బాలుడు గంటలోనే అమ్మకు అప్పగించిన ఉప్పల్ పోలీసులు






**–తల్లికి బాలుడిని అప్పగించిన సీఐ ఎలక్షన్ రెడ్డి**

ఉప్పల్, ఆగస్టు 5( వాస్తవ తెలంగాణ ): మిస్ అయిన రెండు సంవత్సరాల మైనర్ బాలుడిని గంట వ్యవధిలోనే ఉప్పల్ పోలీసులు కనుక్కొని బాలుడి తల్లికి అప్పగించారు. చాంద్రాయణగుట్ట ఇస్మాయిల్ నగర్ కు చెందిన ఎండి మరియంబి సోమవారం సాయంత్రం ఐదు గంటలకు తన కుమారుడు ఎండి అన్వాష్ (2) రామంతాపూర్ కెసిఆర్ నగర్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గర మిస్ అయినట్లు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన ఉప్పల్ పోలీసులు, పెట్రోలింగ్ సిబ్బంది స్థానికుల సహకారంతో గంట వ్యవధిలోని అన్వాష్ కనుక్కొని తల్లి మరియన్ బి కి సాయంత్రం 6 గంటలకు సీఐ ఎలక్షన్ రెడ్డి అప్పగించారు. మైనర్ బాలుడు తప్పిపోయిన గంట వ్యవధిలోని కనుక్కొని తల్లిదండ్రులకు అప్పగించడం పట్ల ప్రజలు ఉన్నతాధికారులు ఉప్పల్ పోలీసులకు అభినందనలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆగస్టు 15లోపే పనులు చేపట్టాలి:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



–ఉప్పల్లో ఎలివేటెడ్ కారిడార్ను పరిశీలించిన మంత్రి

–మంత్రితో పాటు పనులను పరిశీలించిన పరమేశ్వర్రెడ్డి, రజితారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 5( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్-నారపల్లి మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ పనులు నిలిచిన కారణంగా రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 15లోపే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎలివేటెడ్ కారిడార్ పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పరిశీలించారు. మంత్రి వెంకట్రెడ్డితో పాటు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందములు పరమేశ్వర్రెడ్డి, కార్పొరేటర్ మందముల రజితారెడ్డి ,వజ్రేష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే మల్లి పెద్ది సుదీర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ఉన్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ముందుగా నారపల్లికి వచ్చారు. అక్కడ అధికారులతో సమీక్ష నిర్వహించారు. చేపట్టిన ఫిల్లర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మేడిపల్లి, బోడుప్పల్, ఉప్పల్ ప్రాంతాలలో జరుగుతున్న పనులను





పరిశీలించారు. దీనికంతటికీ ప్రధాన కారణం ఇటీవల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు పరమేశ్వర్రెడ్డి మంత్రి కోమటిరెడ్డిని కలిసి ఎలివేటెడ్ కారిడార్ గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతోనే మంత్రి అదే రోజు ఆదివారం ఉప్పల్కు వచ్చి పనులను పర్యవేక్షించనున్నట్టుగా ప్రకటించారు. అందులో భాగంగానే ఆదివారం మంత్రి ఉప్పల్కు రావడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది :ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి ఆగస్టు 05 (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ ఇందిరా నగర్ కు చెందిన 50 మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వారికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగినన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరి ఇతర పార్టీ ఆధ్వర్యంలో జరగలేదన్నారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని పార్టీ క్రమశిక్షణ కు లోబడి పని చేయాలని సూచించారు. నియోజవర్గ అభివృద్ధిలో సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు.ఈ



కార్యక్రమంలో నాగిరెడ్డి ,లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు, మల్లికార్జున యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు

# నేడు డిగ్రీ కాలేజీలో రాష్ట్రస్థాయి కార్యశాల

**ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్.**

మెదక్ జిల్లా ప్రతినిధి ఆంజనేయులు : మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం, టార్చ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆర్ట్స్ క్యాంపస్ లో మంగళవారం రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ సోమవారం తెలిపారు. తెలంగాణలో మరుగున పడిన చరిత్ర సంస్కృతి మరియు వారసత్వ సంపదను వెలుగులోకి తీసుకువచ్చి రేపటి తరాలకు వాటి విశిష్టత కలిపి చరిత్ర పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగించి భావితరాలకు చరిత్రను అధ్యయనం పట్ల ఆసక్తిని కలిగించడమే ఈ కార్యశాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా యువ చరిత్ర సాంస్కృతిక శాస్త్ర పరిశోధకులు సముద్రాల సునీల్ రానున్నారు. వీరు ఇంతవరకు వెలుగులోకి రాని తెలంగాణ చరిత్ర సాంస్కృతిని అధ్యాయం చేసి ఇంతవరకు వెలుగులోకి రాని వెలుగులోకి తీసుకోవడానికి కృషి చేస్తున్నారు. శిలజాలు అనగా మొక్కలు జంతువులు శిలింద్రాలు బ్యాక్టీరియా మరియు ఏక కణ జీవులపై విస్తృతమైన అధ్యనాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే టెంపుల్ డాన్స్ ఫౌండర్ మరియు కూచిపూడి నృత్య కళాకారుని కాట్రగడ్డ హిమాన్సి కూడా ముఖ్య వక్తగా రానున్నారు. వీరు గత 18 సంవత్సరాలుగా కళారంగానికి అంకితమై దేశవ్యాప్తంగా నృత్య ప్రదర్శన ఇస్తూ దూరదర్శన్ కేంద్రం బి గ్రేడ్ కళాకారిణిగా గుర్తింపు పొందారు. వీరితోపాటు ఆత్మీయ అతిథిగా టార్చ్ సంస్థ స్థాపకులు అరవింద్ ఆర్య రానున్నారు. వీరు జర్నలిజం, ఫోటోగ్రఫీ రంగాలలో కూడా అనేక పరిశోధనలు చేశారు. శాసనాలపై కూడా అనేక పరిశోధనలు చేశారు. వీరి పరిశోధన పత్రాలు అనేక జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో రచించబడ్డాయి. పురజీవ శాస్త్రాలలో వీరు విశేషమైన పరిశోధన సాగించారు. కాకతీయులు నిర్మించిన వెయ్యి




స్తంభాల గుడి పైన పరిశోధనలు చేశారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు చరిత్ర పట్ల, సంస్కృతి పట్ల, వారసత్వ సంపద పట్ల, చక్కని అవగాహన కలిగించడమే కాకుండా అనేక అంశాల పట్ల విస్తృతమైన అంశాలు విశ్లేషించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు చరిత్ర శాఖాధిపతి మహేంద్ర గణపతి సమన్వయకర్తగా వ్యవహరించరున్నారు. రాష్ట్రస్థాయి వివిధ కళాశాలల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్లు హాజరుకాన్నారు. ఈ కర్యశాలకు సంబంధించిన బ్రోచర్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ చేతుల మీదుగా విడుదల చేసినట్లు కన్వీనర్ గణపతి మరియు అధ్యాపకులు డాక్టర్ మల్లేశం డాక్టర్ రాజా గౌడ్ లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశం, సురేందర్రావు, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న వినోద్ కుమార్ ముద్రకోల



ఆర్మూరు,ఆగస్టు 05 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఇందురూ జిల్లా ఆధ్వర్యం లో 2024-25 సంవత్సరానికి గాను గురువందన(వ్యాస పూర్ణిమ) కార్యక్రమం లో భాగంగా జిల్లా లోని బస్వ గార్డెన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.విద్యా రంగం లో విశిష్ట సేవలను గుర్తించి గురు వందనము (వ్యాస పూర్ణిమ) సందర్భంగా ప్రతి సంవత్సరము ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేయడం జరుగుతుంది .అందులో భాగంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఆర్మూరు పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ ముద్రకోల నీ కూడా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేసి నిజామాబాద్ అర్బన్ ఎం ఎల్ ఏ ధన్పాల్ సూర్య నారాయణ చేతుల మీదుగా



సన్మానం చేసి పురస్కారాన్ని అందజేయడం జరిగినది.పురస్కారాన్ని అందుకున్న వినోద్ కుమార్ మాట్లాడుతూ తనకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పరళి కృష్ణ వేణి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ అర్బన్ ఎం ఎల్ ఏ ధన్పాల్ సూర్య నారాయణ ,టి పి యు ఎస్ జిల్లా అధ్యక్షురాలు పరళి కృష్ణ వేణి ,ప్రధాన కార్య దర్శి భట్టు బద్రీనాథ్,వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు

**3.10 కోట్ల విలువ గల 2.955 కిలోల బంగారు ఆభరణాలు, బ్రీజా కారు స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి :జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహినూర్ దాబా హొటల్స్ వద్ద ఆగివున్న ట్రావెల్స్ బస్సు లను టార్గెట్ గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను పట్టుకొని వారివద్ద 3.10కోట్ల విలువచేసే 2.955 కిలోల బంగారు ఆభరణాలు,ఒక బ్రిజ కారు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్ పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించారు. గతనెల 26 వ తేదీన జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాడిగి శివారులో కోహినూర్ దాబావద్ద భోజనం కోసం ఆగిన ఆరెంజ్ ట్రావెల్ బస్సులోనుండి2.955 కిలోల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి.అట్టి చోరీ కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలో పోలీసులు ఆదివారం జహీరాబాద్ మండలం బూర్దిపాడ్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. జహీరాబాద్ వైపు వస్తున్న మారుతి బ్రీజా కారును అనుమానాస్పదంగా గుర్తించారు. అట్టి కారును తనిఖీ చేయగా అందులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. వారిని కారులో నుండి కిందికి దింపి విచారించే సమయంలోవారు పారిపోతుండగా అందులో మాసూమ్ అనే వ్యక్తి ని పట్టుకొని వివరాలు సేకరించగా దేశవ్యాప్తంగా దాభా హొటల్స్ వద్ద ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సులను టార్గెట్ గా చేసుకొని దొంగతనాలకు పాల్పడతామని పట్టుబడ్డ వ్యక్తి తెలిపినట్లు ఎస్పీ వివరించారు. గత వారం రోజుల క్రితం చిరాగ్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని కోహినూర్ ధాభా హొటల్ వద్ద ఆగి ఉన్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో నుండి బంగారు ఆభరణాలు దొంగతనం తామే చేసినామని



తెలిపాడు. బ్రీజా కారులో ఉన్న బ్యాగు తీసి అందులోవున్న బంగారు ఆభరణాలు చూపించాడు. జహీరాబాద్ ప్రాంతంలో ఇంకొక పెద్ద దొంగతనం చేసి మొత్తం బంగారం హైదరాబాద్ లో అమ్ముదామని మధ్యప్రదేశ్ నుండి బయలుదేరారు. బ్రిజా కారుతోపాటు బ్యాగ్ లోవున్న 2.955 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.దొంగల ముఠా మధ్యప్రదేశ్ కు చెందినవారని వివరించారు. ఈ కేసు డిటెక్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించి నగదు రివార్డ్అందచేశారు. ఈ ప్రెస్ మీట్ లో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ సి.ఐ. శివలింగం, సిసియస్ సీ ఐ మల్లేశం, ఎస్.ఐ శ్రీకాంత్, చిరాగ్ పల్లి ఎస్ఐ. రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం'లో భాగంగా మొక్కల పంపిణీ






ఆర్మూర్ ఆగస్టు 05 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని 23 వ మరియు 10వ వార్డులలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛదనం- పచ్చదనం" భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ , మామిడిపల్లి మాజీ సర్పంచ్ గడ్డం మారుతి రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ , కౌన్సిలర్ కొంతం మంజుల మురళి ,శాల ప్రసాద్ ,ఆకుల రాము ,ఇట్టేది నర్సారెడ్డి , డిసిసిబి డైరెక్టర్ వాసు ,కాంగ్రెస్ నాయకులు శ్యామ్ గౌడ్,అజ్జు భాయ్ ,శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలితల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని రామన్నపేట సీడీపీవో వి వెంకటరమణ అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని అయన అన్నారు. సోమవారం రామన్నపేట సీడీపీవో ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సీడీపీవో వి వెంకటరమణ మాట్లాడుతూ బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు.అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సమీరా మీర్జా,ఐసీడీస్ సూపర్ వైసర్స్ హేమలత, బాలమణి హెల్త్ ఏఎన్ఎం మంజుల పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ అశోక్ మరియు



అంగన్వాడీ టీచర్ రేణుక పాల్గొన్నారు.

# కేరళ వరదబాధితులకు సిపియం విరాళ సేకరణ

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలికేరళ వరద బాధితులకు అందరూ తోడ్పాటునందించి ఆదుకోవాలని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య కోరారు. సిపియం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో వయనాడ్ వరద బాధితులకు సం-ఘీయార్థంగా విరాళసేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేరళలో ప్రకృతి విపత్తు సంభవించి కొండచర్యలు విరిగిపడి వందలాది మంది మృత్యువాతపడి,అనేక ఇండ్లు నేలమట్టయయినవి ఆపదలో ఉన్న కేరళ ప్రజలను ఆదుకోవడం,మానవత్వంతో స్పందించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్,మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్,నాయకులు ఆముద ఆంజనేయులు,అప్పం



సురేందర్,పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినయ్ రెడ్డిని కలిసిన హరిపూర్ గ్రామస్తులు

ఆర్మూర్, ఆగస్టు 05 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ మండలంలోని హరిపూర్ గ్రామ వి డి సి సభ్యులు మహిళా సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్కే చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి. ఎస్కే చిన్నారెడ్డి లను. ఆయన నివాసంలో పీవీఆర్. భావనం లో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం చేపూర్ కు ఆమ్లెట్ గ్రామమైన హరిపూర్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చారు గత ప్రభుత్వం ప్రత్యేక గ్రామపంచాయతీ ప్రకటించినప్పటికీ ఇంతవరకు గెజిట్ ఇవ్వలేకపోయారని వినయ్ కుమార్ రెడ్డికి వివరించారు. హరిపురం గ్రామస్తుల 5%శీ%ఏళ్ల కలను మీ సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెరవేర్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాధికారులతో మాట్లాడి మీ కళను సాకారం చేసే దిశగా ప్రయత్నం చేస్తానని వారు భరోసా ఇచ్చారు. దీంతో



గ్రామస్తుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళ ప్రతినిధులు. పిల్లి అనిత. లాస్య. బూరుగు తిరుమల. ఏనుగుంటీ లత. గ్రామ విడిసి అధ్యక్షుడు సుంకపాక రవి. సెక్రెటరీ పోష గౌడ్. కోశాధికారి జోరిగే నవీన్. మాజీ విడిసి అధ్యక్షుడు రాజా గౌడ్ .కుమ్మరి సత్తయ్య. బండ గంగాధర్. శ్రీరామ్ఆనంద్.శ్రీకాంత్. ఆది శ్రీను. తదితరులు పాల్గొన్నారు

# బోనమెత్తిన జై శ్రీరామ్ నగర్ ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేశ

జవహర్ నగర్: జై శ్రీరామ్ నగర్ కాలనీలోని కనకదుర్గ, రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాల్లో బోనాల ఉత్సవాలను కాలనీ ప్రెసిడెంట్ దేవాలయ నిర్మాణ దాత ఒంటెద్దు వెంకటేష్ వంశరాజ్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ముఖ్య అథితులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడు ఒంటెద్దు లింగస్వామి, ఒగ్గు బృందం బొడుప్పల్ శ్రీను యాదవ్, గిరి, లడ్డు ల పర్యవేక్షణలో కాలని మహిలలు పెద్దయెత్తున బోనమెత్తుకుని కదిలి రాగా కన్నులపండుగగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దాత వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కాలనీలో 2004 నుండి అమ్మవారికి బోనాల ఉత్సవాలను ఎంతో భక్తశ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు. 2012 లో ఆలయాన్ని నిమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుతాడి సాయికుమార్, ప్రేమల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానందం, బల్లి శ్రీనివాస్, నీలం వెంకన్న, తుపాకి యాదగిరి, కనకయ్య, ఆకుల ప్రభాకర్,



కాలనీ మాజీ అధ్యక్షులు ఉప్పుతల వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, యాకచారి, కాలనీవాసులు ఏ వెంకటేష్, యు వెంకటేష్ చారి, రామచంద్ర చారి, ఆడమ్ మల్లేష్ రాజ్, రోహిత్ శెట్టి, అంకారావు, రామచంద్ర చారి, సర్వే చారి, మల్లికార్జున్, సోను బాయ్, గంగారాజు తోపాటు పెద్ద-యెత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది :ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి ఆగస్టు 05 (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ ఇందిరా నగర్ కు చెందిన 50 మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వారికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగినన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరి ఇతర పార్టీ ఆధ్వర్యంలో జరగలేదన్నారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని పార్టీ క్రమశిక్షణ కు లోబడి పని చేయాలని సూచించారు. నియోజవర్గ అభివృద్ధిలో సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి ,లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు, మల్లికార్జున యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు



# తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యవంతం



వాస్తవ తెలంగాణ గూడూరు : తల్లి ముర్రుపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యవంతమని అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. సోమవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని సీతమ్మ బడిలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించారు. ఈ వారోత్సవాల్లో తల్లులకు బిడ్డలకు ఇచ్చే ముర్రుపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తుందన్నారు. ముర్రు పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వ వచ్చున్నారు. ఆడపిల్లలకు చదువు ముఖ్యమని ఆడపిల్లలను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రాజేశ్వరి,సునీత,రమాదేవి,స్కూల్ టీచర్లు సుభాషిని, హైమావతి,సురేఖ,ఆశా వర్కర్లు,అంగన్వాడీ అయాలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిరత్న రామకోటి రామరాజును ఆహ్వానించిన లక్ష్మీ ప్రసన్న చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న

గజ్వేల్,వాస్తవ తెలంగాణ న్యూస్: ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో జరిగే సేవారత్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారికి గజ్వేల్ కు వచ్చి ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని సోమవారం నాడు అందజేశారు లక్ష్మీ ప్రసన్న చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక, చైర్మన్, ప్రముఖ గాయని లక్ష్మీ ప్రసన్న రామకోటి సంస్థకు ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని రామకోటి రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ శ్రీధర్ గుప్త సినీ నిర్మాత, గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకటేష్ గౌడ్, వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బొప్పని యాదగిరి నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంపెనింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొప్పని యాదగిరి నియామకం జరిగినది. జిల్లా చైర్మన్ పోల గాని వెంకటేష్ గౌడ్ అందించిన నియామక పత్రమును స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా బొప్పని అందుకున్నారు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ మధు యాష్ కి గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి పిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ వనమల రమేష్ నేతకి జిల్లా చైర్మన్ ప పోల గాని వెంకటేష్ గౌడ్ కి బొప్పని యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ స్థానిక కౌన్సిలర్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కేరళ వరదబాదితులకు సిపియం విరాళ సేకరణ

రామన్నపేట వాస్తవ తెలంగాణ : కేరళ వరద బాదితులకు అందరూ తోడ్పాటునందించి ఆదుకోవాలని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య కోరారు. సిపియం ఆద్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో వయనాడ్ వరద బాదితులకు సహాయార్థంగా విరాళసేకరణ చేపట్టారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కేరళలో ప్రకృతి విపత్తు సంభవించి కొండచర్యలు విరిగిపడి వందలాది మంది మృత్యువాతపడి,అనేక ఇండ్లు నేలమట్టయయినవి ఆపదలో ఉన్న కేరళ ప్రజలను ఆదుకోవడం,మానవత్వంతో స్పందించడం మనందరి బాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్,మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్,నాయకులు ఆముద ఆంజనేయులు,అప్పం సురేందర్,పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు



పాల్గొన్నారు.

# ఎస్ సి సెల్ చైర్మన్ కు ఘన సన్మానం

నల్లగొండ వాస్తవ తెలంగాణ : నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి



విభాగం నూతన చైర్మన్ బోడ స్వామిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషించింది దళితులైన అన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న దళితులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులంతా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కుడుతాల నాగరాజు పెరిక చిట్టి పెరిక అంజి ఇరుగు మధు మహేష్ తదితరులున్నారు

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్' లో ఘనంగా జరిగిన స్నేహితుల దినోత్సవం

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :స్నేహితుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్నేహితులతో గడపడం ద్వారా ఎంతో ఆహ్లాదకరంగా మార్చుకున్నారు. విద్యార్థులు పరస్పరం ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని, స్నేహానికి ప్రతీకలుగా శు భాకాంక్షలు చెప్పుకొని మరియు కార్డులను ఒకరికి ఒకరు పంచుకున్నారు స్నేహతత్వం గురించి పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన చిన్న కార్యక్రమంలో విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ రాజేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, స్నేహం అనేది జీవితంలో ఒక గొప్ప బంధం అని, అది మనలో సహనం, సహకారం, ప్రేమను పెంపొందించడానికి సహాయపడుతుందని వివరించారు. విద్యార్థులకు స్నేహం యొక్క విలువ మరియు స్నేహితుల మధ్య సోదర భావాన్ని ఎలా



పెంపొందించుకోవాలో సూచనలు అందించారు. విద్యార్థులు ఈ వేడుకలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు మరియు స్నేహం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు.వారందరికీ మధురమైన జ్ఞాపకాలను అందించింది.

# కాలం మారుతుంది ప్రభుత్వాలు మారుతున్నాయి. కాని విశ్వకర్మ ల బతుకు మాత్రం మారడం లేదు

**విశ్వకర్మ లేని విశ్వంబు లేదురా అనేది మాటల వరకే ఉంది సగటు విశ్వబ్రాహ్మణుని ఆవేదన.**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ జిల్లా కేంద్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సోమవారం జిల్లా అధ్యక్షుడు కమ్మరి వేంకటేషం చారి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత అయినా విశ్వకర్మ ల బతుకు మారుతుందని ఆశ పడ్డాం కాని బి ఆర్ యస్ పార్టీ అధికారం లో విశ్వకర్మ లకు ఓరిగింది ఏమి లేదు. విశ్వకర్మ బిడ్డ శ్రీకాంత్ చారి బలిదానం వలన ప్రత్యేక రాష్ట్రం వచ్చిన విషయం మన పాలకులు మరిచిపోయారు. కొత్త గా వచ్చిన ప్రభుత్వం అయినా విశ్వకర్మ లను ఆదుకుంటుందని అనుకున్నాం అయినా భంగపాటు తప్పలేదు మండలం లో జిల్లా లో రోజు రోజు కు ఎక్కడో ఒక విశ్వకర్మ బిడ్డ ఆత్మ హత్య చేసుకున్న ప్రభుత్వం కు చీమ కుట్టినట్టు లేదు. ప్రత్యేక రాష్ట్రం లో సుమారు 25 లక్షల మంది విశ్వకర్మ బిడ్డలు ఉన్నారు. కాని ప్రభుత్వం నుండి రావలసిన ఉపాధి కాని ఉన్న దుకాణం అభివృద్ధి కోసం ఆర్థిక సాయం జిల్లా కేంద్రం లో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన పాపన పోలేదు. ఎన్నికలు సమయంలో ఎన్నో హామీలు ఇస్తారు. తరువాత కనీసం బతికున్నవా లేవా అని అడిగే నాధుడు కరువైనారు కుటుంబ బారం చేతిలో పనితనం ఉన్న హైదరాబాదు ముంబాయి లాంటి మహ నగరంలో కూలి పని వాచ్ మేన్ కోసం వలస పోయిన పరిస్థితి లు కోకోల్లలు. దయచేసి ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వకర్మ లకు తోడ్పాటు అందించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని



జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించి తమ గోడు వినిపించుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు కమ్మరి వేంకటేషం తో పాటు కోశాధికారి నర్సింహచారి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి సంతోష్ కుమార్. ఘనపూర్ మండల అధ్యక్షుడు వడ్ల రమేష్ చారి తదితరులు పాల్గోన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ను కలిసి స్థానికంగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజ్ లు వంటి సమస్యల పై ఆయనకి వినతి పత్రం అందజేసిన నిజాంపేట్ కు చెందిన పలువురు యువకులు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలు కాలనీల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నిజాంపేట్ కు చెందిన పలువురు యువకులు మాజీ ఎమ్మెల్యే ను కలిసి స్థానికంగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజ్ లు వంటి సమస్యల పై ఆయనకి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిజాంపేట్ లో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పలు బస్తీల నుండి వచ్చిన ప్రజల సమస్యల తెలుసుకొని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

# అంతర్జాతీయ గిరిజన దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

చోట కుర్,వాస్తవతెలంగాణ న్యూస్ :గిరిజన సంక్షేమ సంఘం %ఉ% గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 9న సంగారెడ్డిలో జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవ కరపత్రాలను సోమవారం నాడు సంగారెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్ , సంగారెడ్డి మార్కెట్ కమిటి ఛైర్మన్ రాంచందర్ నాయక్ ఆవిష్కరించారు. దేశ వ్యాప్తంగా ఒకే సంస్కృతి సంప్రదాయం కలిగిన మన బంజారా జాతి కి ఎంతో చరిత్ర ఉంది. ఆగస్టు 9న గిరిజన దినోత్సవం ను జిల్లాలోని బంజారా ఉద్యోగులు రాజకీయ నాయకులు,విద్యార్థులు ,మహిళలు పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జైపాల్ నాయక్, గిరిజన విద్యార్థి సంగం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి పూల్ సింగ్ నాయక్ , దినేష్ నాయక్ , డాక్టర్ హరి , బ్రమ్మనంద రెడ్డి , రాజు



, సుధీర్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు

# 41 రోజు ( అనుష్టానం )తపస్సు లో కి వెళుతున్న అక్క మహాదేవి మాతాజీ చిత్తశుద్ధి యోగ తపశ్రీ బాలయోగిని సద్గురు శబరి మాత జీ ఆశ్రమం ఆరూర్

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలో అక్కమహాదేవి చిత్తశుద్ధి యోగ తపశ్రీ బాలయోగిని సద్గురు శబరి మాతాజీ ఆశ్రమం ఆరుర్ గ్రామం లో శబరి మాత శిష్యురాలు కళావతి మాత తేది 5.8.2024 సోమవారం రోజు శ్రావణమాసం పురస్కరించుకొని (అనుష్టానం) ధ్యానం లో 41 రోజు నిమగ్నమై ఉంటారు ధ్యానంలో ఉన్న సమయంలో ఆశ్రమం సేవకులు అందుబాటులో ఉంటారని అన్నారు అనంతరం 41 రోజు తర్వాత దీక్ష విరమణ చేయనున్నారు. ధ్యానంలో ఉన్న రోజులలో మాత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు భక్తులు



ఎల్లవేళలా చల్లగా ఉండాలని అన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి బి కే ఎన్ యు అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు 06: సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం సంఘ8 మాసాల క్రితం కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వస్తే పేదలు వేసుకున్న గుడిసెలకు మరియు ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పోసిషన్ లో ఉన్న వారికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం ఏర్పాటు 8 నెలలు కావస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్మాన్ని నిర్వహించడం జరిగింది ధర్నా అనంతరం జెసి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బి కే ఎం యు జిల్లా కార్యదర్శిలు ఎం తాజుద్దన్ పి వినోద. షఫీలు లమాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తాము సలముండి నిర్మించుకొలెని స్థితిలోఉన్న పేదలకు ఆరు లక్షల రుణం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియుసదాశివపేట పట్టణంలో సర్వే నంబర్ 260 లో గత ఆరేళ్ల క్రితం పేదలంతా పులరి పాకలు వేసుకొని అక్కడ నివసిస్తున్నారు అలాంటి నిరుపేదలకు పొజిషన్ పట్టాలు మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ వేవసాయకార్మిక సంఘం ప్రభుత్వాన్ని




డిమాండ్ చేస్తుంది ఒకవేళ ప్రభుత్వం కూడా అలసత్వం వహిస్తే మా పోరాటాలకు పదు ను పెడతామని హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎండి య-యూసుఫ్. పాండు ముంగి రమేష్ శంకరప్ప. వెంకట్ బాలరాజు శంకరప్ప పోచయ్య మహబూబ్అలీ దుర్గయ్య పూలమ్మ లక్ష్మి రహిమా బేగం బిపాషా ముస్తఫా ఎండి అసద్ సునీత. అనిత తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత - ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్

కూకట్ పల్లి ఆగస్టు 05 ( వాస్తవ తెలంగాణ ) కూకట్ మున్సిపల్ / హైదర్ నగర్ డివిజన్ సమతా నగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్ డీసీ శ్రీ కృష్ణయ్య , కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది అని, మొదటి రోజు వ్యర్థాల తొలగింపు రెండవ రోజు దోమల నివారణ, మూడవ రోజు చెరువుల సంరక్షణ, నాల్గవ రోజు నాలల క్లినింగ్, ఐదవ రోజు వన మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, కాలనీ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, దోమల నిర్వహణకు చర్యలు తీసుంటామని, చెరువులను సంరక్షణ కార్యక్రమలు, నాలల క్లినింగ్, వన మహోత్సవం వంటి కార్యక్రమాలు చెప్పటి కాలనీ లను సుందర శోభిత వనంలుగా తీర్చిదిదిద్దుతాం అన్నారు.ఇంటి పరిసరాలు శు



భ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు మరియు కూలర్ లో వారంలో ఒకసారి పూర్తిగా నీళ్లు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు మరియు దోమల నివారణకు సాధ్యమవుతుంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని. వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే పరిశుభ్రత పాటించాలనరు. ఈ కార్యక్రమంలో ఏ ఏం ఓ హెచ్ మమత , కాంగ్రెస్ పార్టీ నాయకులు, , కాలనీల అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగం కీలకం.

**కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తా.**

**భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

వాస్తవ తెలంగాణ కోదాడ : దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల.అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ది కోదాడ లారీ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని,పాతలారీలకు గ్రీన్ టాక్స్ తగ్గించడంతోపాటు ఏపీ, తెలంగాణకు చెందిన వేల లారీలు కేవలం ఈ రెండు రాష్ట్రాల మధ్య సరుకు రవాణా చేస్తుంటాయని వీటికి కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు జారీ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరి లారీ యజమానులకు డబ్బు ఆదాయం అవుతుందని తెలిపారు. అదేవిధంగా పెరిగిన ఇన్సూరెన్స్,డీజిల్ ధరలతో రవాణా రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లారీ యజమానుల కష్టాలు తనకు తెలుసు అని వీలైనంత తొందరలో ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రవాణా రంగం దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగాహౌఅసోసియేషన్ నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు. కోదాడ



అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ చైర్మన్ షణ్ముగప్ప, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్అరవింద్ అప్పాజీ,ఏపీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, తెలంగాణ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు, తెలంగాణ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్,కోదాడ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తూనం. కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల,డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఎం వి ఐ జిలాని, ఆవుల. రామారావు, కొల్లు.ప్రసాదరావు, ఎండి. రఫీ, ఎలమందల. నరసయ్య, నాగేశ్వరరావు,పోరసరాజు, పెద్ది. అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

వాస్తవ తెలంగాణ–హైదరాబాద్: నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్తో తయారు చేసిన వస్తువులను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ ప్రేమికులు , సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు. ప్లాస్టిక్తో తయారు చేసిన విస్తారాకులను నిర్మూలించాలని ఆయన కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ళలలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి లో డిప్యూటి కమిషనర్లను, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పట్టణాలలో , హెూటల్స్, ఫంక్షన్ హాల్స్, టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ కవరు అంటించిన ఇస్తారాకుల ప్లేట్లలో భోజనాలు, టిఫిన్ లు వినియోగదారులు చేయడంతో క్యాన్సర్, వివిధ రకాల రోగాల భారీన పడడమే కాకుండా పశువులు తినడంతో అనారోగ్యాలకు గురవుతున్నాయన్నారు. అదే విధంగా ఒపెన్ నాలాలో చేరి కాలువలు నిండటంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. వర్షాలు పడినప్పుడు కాలనీలు మునిగిపోతుండడం మనం చూస్తుంటామన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు వాడకుండ ఫంక్షన్ హాల్స్, హెూటల్స్, ఆలయ కమిటీ లకు నోటిసులివ్వాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు విక్రయించే దుకాణాలు, కంపెనీలపై దాడులు చేయాలన్నారు. పర్యావరణాన్ని కాపాడకపోతే




భావితరాలకు మనం కీడు చేసిన వారమవుతామన్నారు. మోదుగాకుతో తయారు చేసిన ఇస్తరాకులు వాడితే రైతులకు ఉపాధితో పాటు పశువులకు దాణాగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ళ లో తీసిన ఇంకుడు గుంతలను గుర్తించి శుద్ధి చేసి ఇసుకను నింపాలన్నారు. వర్షపు నీరు వృధా పోనివ్వకుండ ఇంకుడు గుంతలను మళ్ళించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.సురేందర్ రెడ్డి, బసప్ప, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# దేహంలో దాగిఉన్న స్నేహితుడిని గుర్తిస్తేనే మోక్షం

**త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం**



కోదాడ, వాస్తవ తెలంగాణ: శరీరంలో దాగిఉన్న స్నేహితుడిని గుర్తించినప్పుడే మోక్షం లభిస్తుందని ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ సభ్యులు పేర్కొన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో బస్టాండ్ వెనుక ఏరియాలో ధర్మ ప్రచారం నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ద్వారా బహిర్గతమైన దేవుడి జ్ఞానం ప్రకారం శరీరమంతా వ్యాపించి కర్మానుసారం దేహాన్ని నడుపుతూ జీవుడి చేత కర్మను అనుభవింపజేస్తున్న ఆత్మారాముడి (కృష్ణుడి)ని గురించి తెలుసుకోవాలన్నారు. జనన, మరణాలతో పాటు జీవితములో ఒక్క సెకను కూడా విడిచిపెట్టకుండా జీవుడికి తోడుగా ఉన్న ఆత్మారాముడి (కృష్ణుడి)ని సహచరుడు లేదా సహవాసి అని పిలువవచ్చున్నారు. ప్రతి క్షణము తోడుగా ఉండి కర్మను అనుభవింపజేస్తున్న ఆత్మారాముడే (కృష్ణుడే) అసలైన స్నేహితుడు అన్నారు. స్నేహితుడు అంటే దగ్గరుండి మేలు చేసేవాడని అర్థం. శరీరం బయట ఉన్న స్నేహితులు వాస్తవమైన స్నేహితులు కారన్నారు. శరీరం బయట అంతా ప్రకృతి కావున బయటి స్నేహితులు కర్మానుసారం లభించి, కర్మానుసారం ప్రవర్తిస్తారన్నారు. శరీరం లోపల అంతటా వ్యాపించి దేహరథాన్ని నడిపే ఆత్మారాముడి (కృష్ణుడి)తో స్నేహం చేసుకోగలగితే కర్మలన్నీ భస్మీపటలం అయి పరలోక రాజ్యాన్ని (మోక్షాన్ని) పొంది స్థిరస్థాయిగా ఉండిపోవచ్చున్నారు. శ్రీకృష్ణుడితో స్నేహం చేయాలంటే శరీరం లోపల ఉన్న యంత్రాంగం గురించి తెలుసుకోవాలన్నారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా రచించిన భగవద్గీత, బైబిల్, ఖుర్ఆన్ గ్రంథాలను మత గ్రంథాలు అని భావించకుండా, దైవ గ్రంథాలుగా భావించి తప్పక చదివి ఆత్మారాముడి (కృష్ణుడి) గురించి తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరిగి త్రైత సిద్ధాంత గ్రంథాలు పరిచయం చేశారు. ప్రచారంలో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, సభ్యులు వంగాల మహేష్, మంత్తవరపు శైలజ, ఉల్లి రాము, ఉల్లి అరుణ, రంజాన్ బీ పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగం కీలకం.

**కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తా.**

**భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



వాస్తవ తెలంగాణ కోదాడ : దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల.అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ది కోదాడ లారీ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని,పాతలారీలకు గ్రీన్ టాక్స్ తగ్గించడంతోపాటు ఏపీ, తెలంగాణకు చెందిన వేల లారీలు కేవలం ఈ రెండు రాష్ట్రాల మధ్య సరుకు రవాణా చేస్తుంటాయని వీటికి కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు జారీ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరి లారీ యజమానులకు డబ్బు ఆదాయం అవుతుందని తెలిపారు. అదేవిధంగా పెరిగిన ఇన్సూరెన్స్,డీజిల్ ధరలతో రవాణా రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లారీ యజమానుల కష్టాలు తనకు తెలుసు అని వీలైనంత తొందరలో ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రవాణా రంగం దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగాఆసోసియేషన్ నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు. కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ చైర్మన్ షణ్ముగప్ప, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్అరవింద్ అప్పాజీ,ఏపీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, తెలంగాణ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు, తెలంగాణ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్,కోదాడ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తూనం. కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల,డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఎం వి ఐ జిలాని, ఆవుల. రామారావు, కొల్లు.ప్రసాదరావు, ఎండి. రఫీ, ఎలమందల. నరసయ్య, నాగేశ్వరరావు,హనీరసరాజు, పెద్ది. అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన శ్రావణమాసం మొదటి సోమవారం.

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా లో ఉన్నటువంటి శ్రీ. కేతకి సంగమేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తినారు. ఆలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం అవడంతో తెల్లవారుజాము నుండి శివలింగానికి అభిషేకాలు, అలంకరణ చేసి ఆలయ అర్చకులు నాగరాజు శర్మ,, శివ పంతులు ఆలయానికి వచ్చే భక్తుల కోసం కీర్తిశేషులు. భుజంగం గారి కుటుంబం సభ్యులు కొడితే సందీప్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు గత 15 సంవత్సరాలుగా శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా అన్నప్రసాధన వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కొడితే భుజంగం వారి కుటుంబ సభ్యులు శ్రీశ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకాలు చేయడం వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం చాలా అభినందనీయమని ఆలయ అర్చకులు



తెలిపారు. సంగారెడ్డి నుండి భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సంగమేశ్వర ఆలయానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోండ్రియాల శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ గా ఎటుకూరి రమేష్ ఎన్నిక

వాస్తవ తెలంగాణ కోదాడ: అనంతగిరి మండలం గొండ్రియల గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.దేవాలయ డివిజన ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ గా ఏటుకూరి రమేష్,ఆరుగురు ధర్మకర్తలు మాగి కనకయ్య,శనగపాటి నాగమణి,బండ్ల నాగమణి,చెన్నుపాటి పుల్లయ్య,నెల్లూరు వెంకటేశ్వర్లు అమ్మయ్య,వెలిశాల హనుమాచారిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షుడు రమేష్ ను,ధర్మకర్తలను ఆమె ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అనంతగిరి మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.త్వరలోనే జిల్లాలోని అనంతగిరి మండలాన్ని ఒక ఉన్నతమైన స్థానానికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యేను నూతనంగా ఎన్నికైన చైర్మన్ దంపతులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,నాయకులు బుర్రా పుల్లారెడ్డి,బుర్రా ప్రమోద్ రెడ్డి,బాబు



నాయక్,బుర్రా నరసింహారెడ్డి,నాగుల్ మీరా,గోండ్రియల గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టెముక్కుల బాబు,నెల్లూరు వెంకటప్పయ్య,నెల్లూరి వినయ్,ఎటుకూరి సురేష్,గంగూరి శ్రీను,ముత్యాలరావు,వెంకటరమణ,వెంకటప్పయ్య,శేషయ్య,ఎమ్.వెంకటేశ్వరరావు,వై.నరసింహారావు ఎన్ నరసింహారావు,రవి,నాగేంద్రబాబు వేణు,ఎండోమెంట్ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రామన్నపేట వాస్తవ తెలంగాణ: రామన్నపేట పట్టణానికి చెందిన కందుల సాయిరాంకు 20000 రూపాయలు అలాగే కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తిరుపాల బిక్షపతికి 25 వేల చెక్కులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వారి అనారోగ్యంగా ఉన్న ప్రవేట్ హాస్పిటల్ బిల్లులను దరఖాస్తు చేసుకోగా వచ్చిన చెక్కులను స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# సంగారెడ్డిలో స్వచ్ఛ ధనం-పచ్చదనం ర్యాలీ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలో స్వచ్ఛతనంబిపచ్చదనం ర్యాలీ సోమవారం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపిరారిని ప్రారంభించారు. ప్రభుత్వ అతిథి గృహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి కమిషనర్ ప్రసాద్ పాల్గొన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం పై విద్యార్థులతో ర్యాలీలు చేపట్టాలని తెలిపారు ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణాలు సత్యంగా పచ్చగా ఉండాలని అదనం కలెక్టర్ తెలిపారు. పచ్చదనంబిసత్యదనం ఉంటేనే గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు ఇలాంటప్పుడు ప్రతి ఒక్కరు పచ్చదనం స్వచ్ఛతనంగా మారి మొక్కలు నాటుకోవాలని సూచించారు.




# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చండి

**అమిత్ షా కార్యాలయాన్ని ఆశ్రయించిన– బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం న్యూఢిల్లీ, హెూం మినిస్టర్ అమిత్ షా కార్యాలయాన్ని స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడం కోసం ఆశ్రయించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.శివకుమార్, రక్ష బీసీ రక్షక్ దళం చైర్మన్ ఎం. ఉదయ్ కుమార్, బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంగా బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ గారికి కేటాయించిన పది ఎకరాల స్థలంలో స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడం కోసం పటిష్టంగా రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని, సంస్కృతిని కాపాడుతూ ముందుకు సాగుతుందని ఇట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వం 108 కోట్ల రూపాయల నిధులను ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ కు మంజూరు




చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి పాలుపడ్డ ప్రభుత్వ ఉద్యోగులకు మరియు గత ప్రభుత్వంలో కొనసాగిన అవినీతికి పాల్పడ్డ నాయకులకు చట్టబద్ధమైన శిక్ష విధించి దేశద్రోహులుగా గుర్తించి జీవిత యావగార శిక్ష విధించే విధంగా కొత్త చట్టాలను రూపొందించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయాల కోసం పోరాడే తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధిక సంఖ్యలో అమిత్ షా కార్యాలయాన్ని ఆశ్రయించారు.

# నెరవేరిన 30 ఏళ్ల కల

**– ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం**
**– ఉపకులాల వారీగా జనాభా ప్రతిపాదికన అమలు చేయాలి**
**– విద్యా, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలి**
**– నిదానపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నారపాక నరేందర్**

రామన్నపేట ఆగష్టు 05: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో న్యాయం, ధర్మం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని నిదానపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నారపాక నరేందర్ అన్నారు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ, ఏ బి సి డి వర్గీకరణపై ఎనలేని పోరాటం చేసి జాతి కొరకు తన జీవితాన్ని పణంగా,పెట్టి హక్కు సాధించుకున్న ఘన చరిత్ర మందకృష్ణ మాదిగదని ఆయన పోరాటం ఢిల్లీ వరకు వెళ్లి ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటానని ఎన్ని రోజులైనా నా పోరాటం విరమించేది లేదని పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాట పటిమను చూపించి సాధించుకున్న ఘనుడు మందకృష్ణ మాదిగని, ఈ యొక్క తీర్పును



గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ అమలు చేస్తామని హామీ ఇవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయమని,పారదర్శకంగా అమలు చేయాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు,

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకుని జన్మదిన వేడుకలు

– ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కేక్ కటింగ్

నకిరేకల్ ఆగస్టు 05 :నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నార్కట్ పల్లి మండలం పరిధిలోని ఔరవాణి గ్రామానికి చెందిన డాక్టర్ ముప్పిడి రవి జన్మదిన వేడుకలు సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడిగోటి శేఖర్, సింగం నర్సింహా, ముక్కముల నాగరాజు, బొంతల రమేష్, నడిగోటి టిల్లు, నడిగోటి రాజు, పురం సతీష్ యువజన సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794